# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 20 పేజీలు: 4 వెల: రూ.4/- ఆదివారం 20 సెప్టెంబర్ 2026 ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# ఎయిర్‌పోర్టుకు పేరు సూచించండి : రేవంత్ రెడ్డి

## పెట్టుబడులు ఉద్యోగాలకు గేట్ వే.. వరంగల్ మామునూరు విమానాశ్రయం భూసేకరణకు 295 కోట్లు విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**

మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. మామునూరులో రానున్న కొత్త ఎయిర్‌పోర్టుకు ఏం పేరు పెట్టాలో సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కోసం చురుగ్గా జరగుతున్న ప్రక్రియలపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయిందన్న రేవంత్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కేవలం తమ కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారని వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కోసం చురుగ్గా జరగుతున్న ప్రక్రియలపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయిందన్న రేవంత్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కేవలం తమ కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారని వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రజపాలనలో ఇప్పుడు వరంగల్ ఎయిర్‌పోర్ట్ కల సాకారం అవుతోందని స్పష్టం చేశారు. మామునూరు విమానాశ్రయం భూసేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్ల కేటాయించడంతో పాటు అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు.ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణ రాష్ట్రానికి కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.



# యూనిఫామ్... ఆకర్షణీయంగా ఉండాలి

**విద్యార్థులకు నెలాఖరులోగా రెండో జత యూనిఫాం**

**వచ్చే ఏడాది పాఠశాలలు తెరచిన రోజే**

**నోట్ బుక్స్ యూనిఫామ్ అందజేయాలి**

**యూనిఫాం ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**

విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సమావేశంలో అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులం దరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తం ఐందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ..మిగతా 2లో

### అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును

# ఆశ్రయించిన దానం

**హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్**

**తన అనర్హతను సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరపున పోటీ చేయడమే కారణం**

**ఇప్పటికే సుప్రీంలో కేవియట్ దాఖలు చేసిన ఇతర ఎమ్మెల్యేలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు.బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను ..మిగతా 2లో

# జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం

## అక్రమాలు జరిగాయని హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**

రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్ భూములను కాంగ్రెస్ బృందం పరిశీలించింది. సీనియర్ నేత కోదండ రెడ్డి నేతృత్వంలోని బృందం ఈ భూముల పరిశీలన కోసం వెళ్లింది. అయితే కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని పక్కకు తప్పించడంతో కాంగ్రెస్ బృందం భూములు పరిశీలించింది. జన్వాడ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలకు గురైందని, ఈ నాలా వాటర్ ..మిగతా 2లో





# మధ్యప్రదేశ్‌లో జలపాతంలోకి దూసుకెళ్లిన కారు

**ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది దుర్మరణం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**

మధ్యప్రదేశ్ రాష్ట్రం అగర్ మాల్వా జిల్లా నల్కేద వద్ద ఓ జలపాతంలోకి కారు దూసుకెళ్లడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని జయదేవ్ విహారకు చెందిన ఎనిమిది మంది ఉజ్జయిని బగళాముఖి

# దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఉద్యోగ మేళా

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు.. రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ**

**20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ**

**దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా**






**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**

2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తోందని, ఇందులో యువత పాత్ర చాలా కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) దేశ యువతకు కొత్త కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నాయని అన్నారు. కొత్త మార్కెట్లకు భారత వ్యాపారులు చేరుకోవడంతో పాటు, యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాల ఆధారంగా కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో ..మిగతా 2లో

### కర్ణాటక పర్యటనలో

# అమిత్ షాకు అస్వస్థత

**హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా**

**మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు**

**వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి**

**ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**



కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ ..మిగతా 2లో

# జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం

మొదటి పేజీ తరువాయి...

హుస్సేన్ సాగర్‌లో కలవాల్సి ఉందని, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా శర్వత్ తెలిపారు. బుల్కాపూర్ నాలాపై ఆక్రమణలు జరిగి ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని పోరాడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మల్లు రవి, ఆది శ్రీనివాస్ పలువురు భూములను పరిశీలించారు.

"అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చాం. ఫామ్‌హౌస్‌ను నాలాపై కట్టారు. ఫామ్‌హౌస్ నిర్మాణానికి అనుమతులు లేవు. ఫామ్‌హౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదు. ఫామ్‌హౌస్ భూ లెక్కలు తేలుస్తాం" - మల్లు రవి, ఎంపీ

జన్వాడ ఫామ్‌హౌస్ భవన నిర్మాణానికి అనుమతి లేదు

జన్వాడ భూములపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసిన ఎంపీ జన్వాడలో అక్రమ ఫాంహౌస్‌లు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఇక్కడ భవన నిర్మాణానికి అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్‌లో చెప్పారు. గతంలో అడిగితే సర్పంచ్ అనుమతితో నిర్మించుకున్నట్లు యజమాని చెప్పారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి కేటీఆర్‌కు బినామీ అని ఎంపీ చామల పేర్కొన్నారు. ఫామ్‌హౌస్ వద్దకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని, ఇన్ని ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఎలా కట్టుకున్నారని చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. సర్వే నంబర్ 311, 301, 313లో అక్రమాలు జరిగితే నిగ్గు తేలుస్తామని సవాల్ చేశారు. ఈ భూములన్నీ సత్యం రామలింగరాజువని, డీ అండ్ యూ కంపెనీ పేరు మీద భూములు ట్రాన్స్‌ఫర్ చేశారని చామల తెలిపారు. వేరే కంపెనీ నుంచి ఈ భూములను ప్రదీప్‌రెడ్డి పేరుపై ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని, 111 జీవోతో సత్యం రామలింగరాజు ఆస్తులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.

సత్యం రామలింగరాజు కంపెనీ నుంచి ఈ భూములు రాజేష్‌కు బదిలీ అయ్యాయని, ఆ తరువాత ప్రదీప్‌రెడ్డికి బదిలీ అయ్యాయని తెలిపారు. ఈ భూములు కేటీఆర్‌కు స్నేహితుడు ఇచ్చినట్లు ఆధారాలు లేవని, అధికార దుర్వినియోగం చేసి కేటీఆర్, హరీశ్‌రావు కొల్లగొట్టారని ఆరోపించారు.

# జూరాల డ్యాం వద్ద ధర్నా

### సాగు నీటిని విడుదల చేయాలని అన్నదాతల ఆందోళనలు

### కుడి కాలువకు సాగు నీరు విడుదల చేయకపోతే ప్రాణాలైన అర్పిస్తాం

### వారబంధీ ద్వారా సాగు నీరు విడుదల చేయాలి అని డిమాండ్

### జూరాల డ్యాం మీద రహదారి దిగ్బంధం

### గద్వాలలో జిల్లా కలెక్టరేట్ వద్ద కర్నూల్ రహదారి దిగ్బంధం

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)**

ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయిని అయిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు మీద ఆదారపడి ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం లక్షల ఎకరాలలో పంటలు సాగు చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక జూరాలలో నీటినిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయని అధికారులు సాగుకు నీటి విడుదల నిలిపివేశారు.ప్రస్తుతం సాగైన పంటలకు సంబంధించి రైతులు వరి సాగుపై ఒక్కో ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం పంట తుది దశలో కూడా లేదని కనీసం వార బందీ ద్వారా సాగునీరు ఇస్తే గానీ గట్టెక్కే పరిస్థితి లేదని రైతులంటున్నారు.

**కరెంటు కోతలు, సాగునీటి కొరత**

తలాపున కృష్ణానది పారుతున్న గద్వాల జిల్లాలో కుడి కాలువ ద్వారా సాగుకు నీరందని పరిస్థితి తలెత్తింది. వరద సమయంలో జూరాల ప్రాజెక్టు నుంచి వందలాది టీఎంసీల వరద నీరు దిగువన ఉన్న శ్రీశైలానికి విడుదల చేశారు. కృష్ణానది పక్కనే ఉన్న నడిగడ్డలో వ్యవసాయానికి సరిపడ సాగునీరందించడం లేదంటూ నడిగడ్డ రైతాంగం ఆరోపిస్తున్నారు. కరెంటు కోతలు, సాగు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు రోడెక్కాల్సి వచ్చింది. ఇప్పటికే కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందిన నడిగడ్డ రైతాంగం సాగు నీటి కొరతతో అయోమయంలో పడుతున్నారు. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టు మీద ఆదారపడి ఉన్న నడిగడ్డలో వేల ఎకరాల ఆయకట్టులో పంట నష్టం తప్పేట్లు లేదు. దీంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

**కుడి కాలువకు సాగు నీరు విడుదల చేయాలి**

జూరాల కుడి కాలువ ద్వారా సాగు నీరు విడుదల చేయాలంటూ శనివారం ధరూర్ మండలం జూరాల డ్యాం మీద రైతులు ధర్నా చేపట్టారు. అదే విధంగా గద్వాల మండలం పలు గ్రామాల రైతులు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ముంద ఉన్న కర్నూల్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అటు డ్యాం మీద, ఇటు గద్వాల లో ఒకే సారి జూరాల కుడి కాలువ రైతాంగం ఆందోళనకు దిగ్గారు. తలాపున కృష్ణానది పారుతున్న జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఎదురయ్యాయని ,పంటలుఎండిపోతున్నాయని, పెట్టిన పెట్టుబడులు ఎల్లక.. అప్పుల ఊబిలో కూరకపోవల్సి వస్తుందని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. జూరాల నుంచి ఆంధ్రకు 200 టిఎంసీలు వరద నీటిని తరలించకపోయారని కాని జూరాల మీద ఆదారపడి ఉన్న వ్యవసాయానికి సాగునీటి విడుదల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వరద సమయంలో జూరాల నుంచి కుడికాలువ, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాల ద్వార చెరువులకు నీటిని నింపలేదని, దీంతో భూగర్భజలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఉండవని తెలిపిన అధికారులు కర్ణాటక నుంచి జూరాలకు వచ్చిన వరద నీటిని నడిగడ్డలో ఉన్న రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపలేదని ప్రభుత్వ తప్పిదాలు అని ఆరోపించారు.

అలాగే... అదికారులు చెప్పినట్లు జూరాల ఆయకట్టు రైతాంగాం పలు గ్రామాలలో ఆరుతడి పంటలు సాగుచేశామని వారబంధీ ద్వార కాలువలకు సాగు నీరందిస్తే తుది దశలో ఉన్న పంటలు ఎండపోయి అప్పుల పాలు అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ,ఇరిగేషన్ అధికారులు స్పందించి కుడి కాలువకు సాగు నీరు విడుదల చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలేశరణ్యమని అన్నారు.

**కుడి కాలువకు నీరు ఇవ్వకపోతే ప్రాణాలైనా అర్పిస్తాం -- రైతులు హెచ్చరిక**

జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, లేని పక్షంలో ప్రాణాలైనా అర్పిస్తామని రైతులు హెచ్చరించారు.



ఎకరానికి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టి వరి, ఆరుతడి పంటలు సాగు చేశామని, విద్యుత్ కోతలు మరియు సాగునీటి కొరత వల్ల పంటలు చేతికి అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వారబంధీ పద్ధతిలోనైనా నీటిని విడుదల చేయకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమవుతాయని స్పష్టం చేశారు.

**జూరాల డ్యాం, గద్వాల వద్ద నిలిచిన ట్రాఫిక్**

జూరాల డ్యాం నుంచి కుడి కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు జూరాల ప్రాజెక్టుపై, అలాగే గద్వాల జిల్లా కేంద్రంలో భారీ ధర్నా చేపట్టారు. ఈ నిరసనల కారణంగా ఇరు ప్రాంతాల్లోనూ గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.సమాచారం అందుకున్న ధరూర్, గద్వాల పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని సమీక్షిస్తూ, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.రైతుల ధర్నాకు బీజేపీ నాయకుల సంపూర్ణ మద్దతు:

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద రైతులు చేపట్టిన ధర్నాకు బీజేపీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల న్యాయమైన కోరికను వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చింతరేవుల సర్పంచ్ సర్పంచ్ రాజేష్ అయ్యా, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు హన్మంత్ రావు, రజక నరసింహ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రెండు రోజులు మాత్రమే విడుదల చేస్తాం: కేశవరావు, జూరాల ఎస్ఈ**

ఎల్‌నినో ప్రభావంతో జూరాల ప్రాజెక్టులో ఉన్న నీటినిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయి. సాగునీటిని ఇవ్వటం ఇక ముందు కష్టమే. జూరాలకు రోజూ కనీసం 2వేల క్యూసెక్కుల వరద ఉంటే తప్ప సాగుకు నీరివ్వలేం. ప్రస్తుత పరిస్థితులలో కుడి కాలువకు కొన్ని రోజులు మాత్రమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.



# శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలి

### శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలి

### తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)**

ఎటపాక మండలం మేడువాయి గ్రామంలోని పాల్ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న 176వ శతాధిక కవి సమ్మేళనం జయప్రదం కావాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆకాంక్షించారు.శనివారం తన చాంబర్‌లో శతాధిక కవి సమ్మేళనానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సుమారు 200 మంది కవులు ఈ సమ్మేళనంలో పాల్గొననున్నారని, ఇది సంతోషకరమైన విషయమన్నారు. కవి సమ్మేళనాలు తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.తెలుగు భాష, సాహిత్యం మనకు అందిన గొప్ప వారసత్వ సంపద అని, దాని విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పేలా భద్రాచలం కేంద్రంగా శతాధిక కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమని బి. రాహుల్ అన్నారు. కవులు, సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధి, పాల్ రాజు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ బాబు తోటమల్ల, జిల్లా ప్రతినిధి ఎర్రంశెట్టి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా ప్రారంభమైన 70వ పినపాక జోనల్ స్థాయి క్రీడా పోటీలు

### మార్చ్‌పాస్ట్, క్రీడా జ్యోతితో అలరించిన విద్యార్థులు


**భద్రాద్రి కొత్తగూడెం( పినపాక) సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)**

పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా 70వ పినపాక జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పినపాక, కరకగూడెం మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో విద్యార్థుల మార్చ్‌పాస్ట్, క్రీడా జ్యోతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ క్రీడాంశాల్లో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు జోనల్ స్థాయి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్‌తో పాటు వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈడీ వీరన్న తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందుతాయని పేర్కొన్నారు.జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. దీంతో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాగబోయిన చందర్‌రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్‌రెడ్డి, పినపాక హెచ్‌ఎం రామిరెడ్డి, పీఈడీలు వీరన్న, అనిల్, వరలక్ష్మి, రాములమ్మ, బాలరాజు, మహేష్, విజయలక్ష్మి, విజయ, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న జూరాల ఆయకట్టు పంటలను తక్షణమే ఆదుకోవాలి : ఎంపీ డీకే అరుణ

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ లో ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి.

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం**



)జూరాల ప్రాజెక్టు పరిధిలోని గద్వాల, ఆత్మకూరులో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఎంపీ డీకే అరుణ శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోతుండటంతో గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల్లోని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్తు చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాబోయే మూడు రోజులలోగా జూరాల ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత భవిష్యత్తులో అధికారులు నీటిని విడుదల చేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదని, అది కేవలం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని స్పష్టం చేశారు.రైతులు చెమటోడ్చి పండించిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే అన్నదాతలు కన్నీరు పెడుతున్నారని, ప్రభుత్వం స్పందించి జూరాల దిగువన సాగుభూములకు వెంటనే నీటిని విడుదల చేయాలని అన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఎండిపోతున్న పంటలకు తక్షణమే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు.మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం

మొదటి పేజీ తరువాయి...

తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది.

మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఉద్యోగ మేళా

మొదటి పేజీ తరువాయి...

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతను ఉద్దేశించి ప్రధాని ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా 51వేల మందికి నియామకపత్రాలు అందజేశారు. భారత్ ఇప్పటివరకు వివిధ దేశాలతో 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని మోదీ తెలిపారు. వీటి ద్వారా భారత వ్యాపారులకు కొత్త భాగస్వామ్యాలు, కొత్త మార్కెట్లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. అదే సమయంలో యువతకు కెరీర్‌లో కొత్త మార్గాలు తెరుచుకుం టున్నాయని పేర్కొన్నారు. భారత యువత నైపుణ్యాలు, ప్రతిభపై ప్రపంచ దేశాల్లో విశ్వాసం పెరుగుతోందని మోదీ అన్నారు. ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, యువత నుంచి ప్రపంచానికి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవల్లో చేరుతున్న యువత ప్రతి నిర్ణయంలోనూ దేశాన్ని అభివృద్ధి, స్వావలంబన దిశగా తీసుకెళ్లే ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. యువతకు ఇతర యువత పట్ల ప్రత్యేక

## యూనిఫామ్... ఆకర్షణీయంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని అన్నారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో జలపాతంలోకి దూసుకెళ్లిన కారు

మొదటి పేజీ తరువాయి...

అమ్మవారి దర్శనానికి కారులో బయలుదేరారు. మార్గం మధ్యలో వీరు ప్రయాణిస్తున్న కారు, నల్కేద వద్ద అదుపుతప్పి జలపాతంలోకి దూసుకెళ్లింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మధ్యప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల స్థాయి

# వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో టోర్నమెంట్ సెలక్షన్స్ ప్రారంభం

**బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం)**

70వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో టోర్నమెంట్ సెలక్షన్స్ శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైనాయి. ఈ పోటీలలో 125 జట్లు పాల్గొన్నాయి. వివిధ పాఠశాలల నుంచి 1200 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలను శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్ ప్రారంభించారు. వ్యాయమ ఉపాధ్యాయులు కె గాంగ్య నాయక్, బాలస్వామిరెడ్డి, రంగారెడ్డి, జ్యోతి, ప్రైవేటు పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు ప్రకాశ్, వెంకట్, తరుణ్, మహేందర్, మహేశ్, లు పాల్గొన్నారు. క్రీడలలో





స్కూల్ గేమ్స్ సెలెక్షన్ ను ప్రారంభిస్తున్న శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా శ్రీను నాయక్.. కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

గెలుపొందిన వారికి బహుమతులు అం దజేశారు. వర్షం కారణంగా మిగిలిన క్రీడా పోటీల సెలక్షన్స్ ను సోమవారం నిర్వహించడం జరుగుతుం దని వ్యాయమ ఉపాధ్యాయులు గాంగ్య నాయక్ తెలిపారు.





అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో రాధాష్టమి సందర్భంగా అభిషేకాలు.. భజనల్లో పాల్గొన్న భక్తులు

## అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో రాధాష్టమి వేడుకలు


**బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ లోని ఇస్కాన్ ఆలయం లో శనివారం రాధాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాధారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. వందలాది మంది భక్తులు ఈ పూజలలో పాల్గొన్నారు. భజనలు, కీర్తనలతో అత్తాపూర్ పరిసరాలు మార్మోగాయి

## కూచిపూడి-భరతనాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్న లాస్యప్రియ

### ప్రతిభకు రూ.10 వేల నగదు బహుమతి అందజేసిన సాధు ప్రతాపరెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన కూచిపూడి, భరతనాట్య నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కుమారి లాస్యప్రియ తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో అలరించారు. సంప్రదాయ నృత్యరీతుల్లో ఆమె కనబరిచిన ప్రతిభకు కార్యక్రమానికి హాజరైన వారు ప్రశంసలు కురిపించారు. లాస్యప్రియ ప్రతిభను అభినందించిన కాలనీ అధ్యక్షుడు సాధు ప్రతాపరెడ్డి, ఆమెను, ఆమె తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం లాస్యప్రియ ప్రదర్శించిన నృత్యాలకు గుర్తింపుగా రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా సాధు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. లాస్యప్రియలో మంచి కళాత్మక ప్రతిభ ఉందని, సంప్రదాయ నృత్యకళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. లాస్యప్రియ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన సాధు ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా యువతలో సాంస్కృతిక కళల పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం

### తీర్థప్రద ప్రసాదాలను స్వీకరించి విగ్నేశ్వరుని కృపకు పాత్రులైన భక్తులు


**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**



శేరిలింగంపల్లి నియోజక వర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి దగ్గర అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎన్ చంద్రకాంతరావు పాల్గొని అన్న సమారాధ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండవ కృష్ణ, సంజీవరెడ్డి, డాక్టర్ వంశీ, నరసింహారావు, అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి రామచంద్ర రావు, శ్రీధర్, లక్ష్మీనారాయణ, సుధాకర్, వెంకటేశ్వరరావు, చంగల్ రెడ్డి, గ్రానైట్ సూర్యనారాయణ, వేణుగోపాల్, యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, భార్గవ్, రిత్విక్, రోహిత్, సాయి తదితరులు పాల్గొని విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మహిళలకు యూత్ సభ్యులకు పేరుపేరునా అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు

## గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్


**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**



శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల మహంకాళి నగర్, జయశంకర్ కాలనీ, పీజేఆర్ నగర్, పంచమి కాలనీ, ఆల్విన్ కాలనీ, తులసి నగర్ తదితర వినాయక మండపాల్లో నెలకొల్పిన విగ్నేశ్వరుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఆల్విన్ డివిజన్ పరిధిలోని వివిధ వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాలకు విశిష్ట అతిథిగా పిలవడం ఆనందంగా ఉందని, ఈ గణేష్ నవరాత్రులు ప్రతి కాలనీలో కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, యాదగిరి, లాలం, అరుణ్, సందీప్, శ్రీనివాస్, కిట్టు, తదితరులతోపాటు కాలనీ కమిటీ సభ్యులు, వినాయక మండపాలు ఆర్గనైజర్స్, భక్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని మండపాల వద్ద అన్నదానంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)**



గణనాథుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం బాలకృష్ణ నగర్, సాయిబాబా నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీలలో కొలువుదీరిన గణనాథుని మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గణనాథుని మండపాలను సందర్శించి స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి, భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న మండప నిర్వాహకులను రాజేశ్వరరావు అభినందించారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానాన్ని స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించినందుకు మండప నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక భక్తులు, యువత, మండప నిర్వాహకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూరి తీరంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సైకత శిల్పం.. జన్మదినం వేళ అభిమానుల వినూత్న కానుక

**పటాన్‌చెరు,సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం):**




పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) 63వ జన్మదిన వేడుకలు నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల్లో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అభిమానులు ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకునేందుకు చేపట్టిన ఒక వినూత్న కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒడిశా రాష్ట్రంలోని ప్రసిద్ధ పూరి సముద్ర తీరంలో ఎమ్మెల్యే జిఎంఆర్ రూపంతో కూడిన భారీ సైకత శిల్పాన్ని రూపొందించారు.పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిపుణులైన కళాకారులతో ఈ సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు. ఇసుక తిన్నెలపై అత్యంత కళాత్మకంగా రూపుదిద్దుకున్న ఈ శిల్పం పూరి బీచ్‌కు వచ్చిన పర్యాటకులను, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ప్రస్తుతం పూరి పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వయంగా తీరానికి చేరుకుని ఆ సైకత శిల్పాన్ని పరిశీలించారు. తన పుట్టినరోజు సందర్భంగా ఇంతటి అద్భుతమైన కానుకను రూపొందించిన చెన్నారెడ్డితో పాటు కళాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తనపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపుతున్న అభిమానులకు, పార్టీ శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకే పరిమితం చేయకుండా, నియోజకవర్గవ్యాప్తంగా రక్తదాన, వైద్య శిబిరాలు, అన్నదానాలు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాసేవకే ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్న కార్యకర్తలు, యువత, అభిమానుల ఆదరణే తనకు కొండంత బలమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.

## ఐడీఏ బొల్లారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**పటాన్ చెరు,సెప్టెంబర్19(నమస్తే ఉదయం):**



ఐడీఏ బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రధాన రహదారిపై వెలసిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం ఉదయం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, రహదారిని ఆక్రమించి నిర్మించిన పలు అక్రమ కట్టడాలను జేసీబీల సాయంతో నేలమట్టం చేశారు.పారిశ్రామిక వాడలోని ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా పలువురు తాత్కాలిక, శాశ్వత షెడ్లు, దుకాణాలు నిర్మించినట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ ఆక్రమణల వల్ల రోడ్డు ఇరుకుగా మారి భారీ వాహనాలు, పరిశ్రమల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు, వాహనదారులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సంబంధిత అధికారులు పోలీసు బందోబస్తు నడుమ రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమించి ప్రభుత్వ స్థలాలను, ప్రధాన రహదారులను ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆక్రమణలపై నిరంతర నిఘా ఉంటుందని, అనుమతి లేని కట్టడాలపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధ మహిళకు ఆశ్రమంలో ఆశ్రయం... ఆశ్రయం ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 19( నమస్తే ఉదయం):**



పటాన్‌చెరు మండల పరిషత్ దుకాణ సముదాయం సమీపంలో అనాథగా ఉన్న వృద్ధ మహిళకు జిల్లా మహిళా, శిశు , వికలాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆశ్రయం కల్పించారు. పటాన్‌చెరు మండల పరిషత్ దుకాణ సముదాయం పక్కన గుర్తుతెలియని వ్యక్తులు సుమారు నాలుగు రోజుల క్రితం వృద్ధ మహిళను వదిలి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అప్పటి నుంచి ఆమె అక్కడే ఉండటంతో పరిసర ప్రాంతాల వారు మానవతా దృక్పథంతో ఆమెకు భోజనం అందిస్తూ వచ్చారు.ఈ విషయాన్ని స్థానికులు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె, వృద్ధ మహిళకు సురక్షితమైన ఆశ్రయం కల్పించాలని జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ కు ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి తన సిబ్బందితో కలిసి వృద్ధ మహిళ ఉన్న ప్రదేశానికి చేరుకుని ఆమెకు భోజనం అందించారు. అనంతరం అవసరమైన దుస్తులు అందించి, ఆమెను అమీన్‌పూర్‌లోని మహిమ మినిస్ట్రీస్ వృద్ధుల ఆశ్రమానికి సురక్షితంగా తరలించి ఆశ్రయం కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, మహిళలు తదితరుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఎవరైనా నిరాశ్రయులుగా కనిపిస్తే సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీణ, ప్రమీల, జబ్బర్, అల్తాఫ్ తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ సహకారంతో భవితపై విస్తృత అవగాహన సదస్సు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 19 (నమస్తే ఉదయం):**



విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా వాటిని సాధించే దిశగా కృషి చేయాలని మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా సమాజంలో ప్రత్యేకమైనటువంటి స్థానాన్ని కైవసం చేసుకుంటారని మరియు గుర్తించబడతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ,ఎస్ బాలచంద్ర ,అభయ ఫౌండేషన్ చైర్మన్, పల్లవి ,అభయ ఫౌండేషన్ స్పీకర్, డాక్టర్ కే.అమర్నాథ్ , ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, సిఏ.ఎం హరీష్ బాబు , స్వదేశీ జాగరన్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులతో స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి "భవిత" అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా తల్లిదండ్రుల యొక్క మార్గదర్శకాలను పాటించాలని మరియు గురువులు బోధించినటువంటి విషయాలను నిర్లక్ష్యం చేయకుండా సాధన చేసి వివిధ పోటీ పరీక్షలకు హాజరై ప్రతిభను చాటి ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని వారు చెప్పారు.చాలామంది విద్యార్థులకు భద్రత పట్ల అవగాహన లేకపోవడం వలన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వాళ్ళు చెప్పారు. సంస్థల్లో విద్యార్థులకు భయం తొలగించడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



జీవాల పెంపకం పై జరిగిన శిక్షణ లో పాల్గొన్న రైతులు

## శాస్త్రీయ పద్ధతుల్లో జీవాల పెంపు వల్ల అధిక లాభాలు

**బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం)**

శాపద్ధతుల్లో జీవాల పెంపకంతోనే అధిక లాబాలు వస్తాయని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ టి రఘునందన్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలోని పశుగణ క్షేత్ర సముదాయం ఆధ్వర్యంలో జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అధునిక యాజమాన్య పద్ధతులు అనే అంశంపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. గ్రామీణ ప్రజలు తక్కువ పెట్టుబడితో చిన్న జీవాలైన గొర్రెలు, మేకల పెంపకం చేపట్టి ఆర్థిక స్వావలంబన సాదించవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామక్రిష్ణ, ప్రొఫెసర్ లక్ష్మీ, డాక్టర్ సీహెచ్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నార్మ్ లో జరిగిన జాతీయ వ్యవసాయ ఫెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులు, శాస్త్రవేత్తలు

## వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ ఎస్ కన్నప్పన్

**బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం):**

వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఉన్న అవకాశాలను విద్యార్థులు, యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని, నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు (ఎన్ఎఫ్డీబీ) సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కన్నప్పన్ అన్నారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమి లో రెండు రోజుల పాటు నిర్వహించిన 11వ జాతీయ బిజినెస్ ఫెస్ట్ - సంకల్ప్ 11.0 శనివారం ముగిసింది. దేశ వ్యాప్తంగా బిజినెస్ చాలెంజ్ లో పాల్గొనేందుకు 1,515 సంస్థలకు చెందిన విద్యార్థుల నుంచి 17,230 రిజిస్ట్రేషన్లు వచ్చాయి. వివిధ పోటీలలో తుది దశ కు చేరుకున్న 52 మంది ఫైనలిస్టులు రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వాహణ అకాడమి (నార్మ్) లో జరిగిన జాతీయ బిజినెస్ ఫెస్ట్ లో పోటీ వడ్డారు. ఐఐఎంలు, ఎన్ఐటీ, మేనేజ్ వంటి సంస్థలలో చదువకుంటున్న విద్యార్థులు ఈ ఫైనల్ పోటీలలో పాల్గొని బహుమతులు గెలు పొందారు. వారి నుద్దేశించి మాట్లాడిన ఎన్ఎఫ్ఎబీ సీనియర్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కన్నప్పన్ మత్స్య, ఆక్వాకల్చర్ రంగాలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలను వివరించారు. విద్యార్థులు ఈ రం గంలో ఉన్న సుస్థిరత, వ్యవస్థాపక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వాంటా ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ హెచ్ఆర్ బిజినెస్ పార్టనర్ అప్పారావు వెల్లి, ఎంఎస్ఆర్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎం వెంకటరమణ, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ తదితరులు పాల్గొన్నారు.




పద్యాల తోరణం లో సర్టిఫికెట్ లు గెలుచుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

## పద్యాల తోరణం

**బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం)**

జ్ఞాన సరస్వతి ఫౌండేషన్, అనంత సాహిత్య సాంస్కృతిక వేధిక, ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులకు రాజేంద్రనగర్ మండల స్థాయిలో శనివారం పద్యాల తోరణం కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లను అం దజేశారు. పద్యాలలో విద్యార్థుల ప్రతిభ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, మైలార్దేవుపల్లి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాస సాగర్, బాలక్రిష్ణ, యాదిలాల్, సత్యన్న, సరిత, లింగరాజు, రజియా బేగం, సాయి ప్రసాద్ రావు, రోజా రాణి, సురేశ్ లు పాల్గొన్నారు.

## గుంటి శోభ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం

**బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం) :**

బుద్వేల్ మహాదేవ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గంటి శోభ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. అంతకు ముందు ఆమె కుటుంబ సభ్యుల తో కలిసి పూజలు నిర్వహించారు. అన్న దాన కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



బుద్వేల్ మహదేవ్ సేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకురాలు గంటి శోభ, ఆమె కుటుంబ సభ్యులు

# గోపనపల్లి 'తాజ్ నగర్' సాక్షిగా ప్రజాస్వామ్యం బోనులో నిలబడింది!

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19, (నమస్తే ఉదయం)**





గోపన్న పల్లి తాజ్ నగర్ ఒరిగిన భవనాన్ని కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు.... తమ ఇల్లు కూల్చొద్దని అధికారులను బ్రతిమలాడుకుంటున్న బాధితులు

పక్కకు ఒరిగిన ఐదంతస్తుల భవనం... క్షణాల్లో నేలమట్టమైన ఒక పేద కుటుంబపు జీవితకాల స్వప్నం... కష్టమంతా పునాదులతో సహా కూలిపోతున్న ఇంటిని చూసి గుండెలు పగిలేలా ఏడుస్తున్న బాధితుల ఆర్తనాదాలు... 'మా ఇల్లు కూల్చొద్దని' అధికారుల కాళ్లపై పడి వేడుకున్నా కరగని నిర్దయ...చివరకు మిగిలిందేమిటి? నిలువనీడ కోల్పోయిన నిర్భాగ్యులు ఒకవైపు, జీవితకాల సంపాదనంతా బూడిదలో పోసిన పన్నీరై రోడ్డున పడ్డ బాధితురాలిపైనే పోలీసు కేసుల పరంపర మరోవైపు!ఇది కేవలం ఒక భవనం కూలిన ఘటన కాదు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, స్థానిక రాజకీయ నాయకుల అవినీతి ముఠా కలిసి ఒక సగటు మానవుడి నమ్మకాన్ని బతుకుని బలితీసుకున్న దుర్మార్గం!

ఈ నేపథ్యంలో సమాజం, వ్యవస్థ ముక్తకంఠంతో అడుగుతున్న ఒకే ఒక్క ప్రశ్న "ఎవరిది పాపం... ఎవరికి శాపం?"

సంఘటన నేపథ్యం గోపనపల్లి తాజ్ నగర్లో ఏం జరిగింది?

హైదరాబాద్ ఐటీ కారిడార్కు అతిసమీపంలో ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపనపల్లి పరిధిలోని 'తాజ్ నగర్'లో రెండు రోజుల క్రితం చోటుచేసుకున్న ఘటన నగరంలో కలకలం రేపింది. ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఒక భవనం ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. పునాదులు బలహీనపడటం, అనుమతులకు మించి అంతస్తులు వేయడంతో ఆ భవనం పక్కకు ఒరిగింది.

సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు 'హైడ్రా' సిబ్బంది రంగంలోకి దిగారు. పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో చుట్టుపక్కల ఇళ్లను ఖాళీ చేయించి భారీ 'బాహుబలి' క్రేన్ సహాయంతో ఆ భవనాన్ని కూల్చివేశారు. ఇక్కడి వరకు అంతా న్యాయంగా ప్రమాణాలు, ప్రజారోగ్యం, ముప్పు నివారణ చర్యల కోణంలో సరైనదిగానే కనిపించవచ్చు. కానీ దీని వెనుక ఉన్న అసలు నిజాలు, అధికారుల ద్వంద్వ వైఖరి, లంచాల సంస్కృతి గుండెల్ని పిండేస్తున్నాయి.

గుండెకోతకు గురైన బాధితులు "ముందే ఆపి ఉంటే ఈ గతి పట్టేదా?"

భవనం ఒరిగిపోతోందని తెలిసిన క్షణం నుండి దాన్ని కూల్చివేసే వరకు బాధితుల రోదనలు అక్కడున్న ప్రతి ఒక్కరి మనసును ద్రవీభూతం చేశాయి. రూపాయి రూపాయి కూడబెట్టుకుని కొంత అప్పు చేసి కిరాయిలకు ఆశపడి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని తపించిన ఆ కుటుంబం అధికారుల ముందు మోకాళ్లపై నిలబడింది. "సార్.. మా ఇల్లు కూల్చకండి, మరమ్మతులు చేసుకుంటాం, మమ్మల్ని రోడ్డున పడేయకండి" అని కాళ్లావేళ్లా పడి వేడుకున్నారు. కానీ యంత్రాల హోరులో ఆ పేదల ఆర్తనాదాలు కలిసిపోయాయి. స్లాబ్ మీద స్లాబ్ పడుతుంటే రాబందుల్లా వసూళ్లకు వచ్చిన అధికారులు, నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేయలేదు?

"మేము అదనపు అంతస్తులు వేస్తుంటే అధికారులు, స్థానిక నాయకులు వచ్చి అందినంత దండుకున్నారు. డబ్బులు తీసుకుని కళ్లు మూసుకున్నారు. ఆ రోజే రెండు అంతస్తుల వద్ద మమ్మల్ని ఆపేసి ఉంటే ఈ రోజు మా ఇల్లు కూలిపోయేది కాదు, మేము వీధిన పడేవాళ్లం కాదు!" అని బాధితులు రొమ్ము విరుచుకుని ఏడుస్తూ చెబుతున్న మాటలు వ్యవస్థలోని కుళ్లును బట్టబయలు చేస్తున్నాయి.

బాధితులపైనే కేసా? టౌన్ ప్లానింగ్ రాబందులపై చర్యలేవీ?

ఈ దారుణంలో అత్యంత విచారకరమైన, అన్యాయమైన ఘట్టం ఏమిటంటే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోకుండా లంచాలు మేసిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ఇల్లు కోల్పోయి నడిరోడ్డున నిలబడ్డ ఇంటి యజమానురాలిపైనే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం!

టౌన్ ప్లానింగ్ అధికారుల ఫిర్యాదు మేరకు బాధితురాలిపై కేసు పెట్టడం చూస్తుంటే, "దొంగే దొంగ అని అరిచినట్లు" ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

చట్టం ఎవరి కోసం లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా ప్రోత్సాహమిచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు, స్థానిక నాయకులు నిర్దోషులా?

బాధితురాలే నేరస్థురాలా?

డబ్బులు కోల్పోయి, ఇల్లు కూలిపోయి, భవిష్యత్తు శూన్యమై అలమటిస్తున్న ఒక మహిళపై కేసు పెట్టడమే మున్సిపల్ వ్యవస్థ సాధించిన విజయమా?

ఇది ముమ్మాటికీ మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వంద్వ వైఖరికి, కపటత్వానికి నిదర్శనం. తప్పు చేసిన అసలు నిందితులు (అధికారులు లంచగొండి నాయకులు) ఏసీ గదుల్లో సురక్షితంగా ఉంటే వారి బాధితులు మాత్రం పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి దాపురించింది.

శేరిలింగంపల్లిలో రోజుకో దారుణం అధికారుల్లో చలనం ఏది?

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఇలాంటి అక్రమ నిర్మాణాలు భవనాలు ఒరిగిపోవడం, కూలిపోవడం ఈ రోజే కొత్త కాదు. రోజు వందల అక్రమ కట్టడాలు వెలుస్తూనే ఉన్నాయి, రోజుకో చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సైబరాబాద్గా పిలవబడే మహా నగరంలో వేల కోట్ల రూపాయల ఐటీ లావాదేవీలు జరిగే ప్రాంతానికి అత్యంత చేరువలో ఉన్న శేరిలింగంపల్లిలో భూమి ధరకు రెక్కలొచ్చాయి. దీన్ని ఆసరాగా చేసుకుని కొన్ని స్థానిక ముఠాలు, లంచగొండి టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది కుమ్మక్కై 'అక్రమ అంతస్తుల దందా' నడుపుతున్నారు.

# 22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

**12 అంశాలలో ఇప్పటికే 2 అంశాలకు జీవో జారీ**

**మరికొన్ని అంశాలపై తీపికబురు.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు శాసనసభలో చేసిన ప్రకటన మేరకు త్వరలో ప్రజలకు తీపికబురు అందుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. దీనిలో భాగంగా అసెంబ్లీలో ప్రకటించిన 12 అంశాలపై దృష్టి సారించి దశల వారీగా వాటిని నెరవేరుస్తున్నామని ఈ మేరకు కాలనీల సమస్యపై జీవో 118, సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్దలాల రెగ్యులరైజేషన్కు సంబంధించిన జీవో 76 ను విడుదల చేశామన్నారు. శనివారం ఎల్.బి.నగర్ నియోజకవర్గం లోని 44 కాలనీల్లో ఇళ్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ధృవ పత్రాలను సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గారి ఆలోచనల మేరకు ఈ క్యూర్ ప్రాంతాన్ని ప్రపంచంలోనే నెంబర్ 1 ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు సమస్యల పరిష్కారానికి గాను ఆధార్ వలే భూధార్ కార్డులు ఇస్తామని, ఈ క్యూర్ ప్రాంతంలో కూడా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాల ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వలేమని తమకు ప్రజాసేవే ముఖ్యమని అన్నారు. ఇటీవల శాసనసభలో భూ సమస్యలపై సుదీర్ఘంగా చెప్పామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలు, 12 అంశాల మేరకు ఈ సరూర్నగర్ నియోజకవర్గం లో ఉన్న 64 కాలనీల్లోని 44 కాలనీల సమస్యను పరిష్కరించామని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు 118 జీఓ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నామని అన్నారు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ పార్టీవారు ప్రాతినిధ్యం వహిస్తున్నా తాము బేషజాలకు పోకుండా ఇక్కడి 44 కాలనీల సమస్యలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం నుంచి నిషేధిత ఉత్తర్వులున్నా ఇప్పుడు వాటిని నెలరోజులలోగా పరిష్కరించి ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తామని, ఎవరి ఇళ్లుకూల్చదని స్పష్టం చేశారు. గద్వాల జిల్లా ప్రతినిధి (నమస్తే ఉదయం)జీవో 118 సహకారంతో మేడ్చల్ , రంగారెడ్డి జిల్లాలోని మరికొంత మందికి కూడా నెలలోగా సమస్య పరిష్కరిస్తామని ప్రకటించారు. ఈ ప్రాంత కాలనీలు చాలా కాలం నుంచి 22ఎలో ఉన్నాయని వివరిస్తూ 22ఎ కు సంబంధించి త్వరలో ఈ ప్రభుత్వం తీపి కబురు చెప్పనుందని తెలిపారు. 22ఎ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అమలులో ఉందని, దీనిని పరిశీలించుకోవచ్చునన్నారు. అయితే కొంతమంది దీనిని అసరాగా చేసుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మరో వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఆదేశాలు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ సమస్య, దరఖాస్తు చేసుకోని వారి సమస్యను పరిష్కరించేందుకు ఈ వేదికగా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ఈ మేరకు శుభవార్త చెబుతారని ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్దలాల రెగ్యులరైజేషన్కు సంబంధించిన జీవో 76 ను అమలు చేయబోతున్నామని దీనికోసం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో పూర్తిస్థాయిలో భూసమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు డి.సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎల్. బి. నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాష్కీ గౌడ్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

**జూబ్లీహిల్స్లో ఓ వినియోగదారుడికి రూ.20 వేల జరిమానా**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)**



జలమండలి తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టిన చర్యలను మరింత ముమ్మరం చేసింది. జూబ్లీహిల్స్ రోడ్ నెం.23లోని 8-2-293/82/ఏ/350 చిరునామాలో పూర్ణిమ (జూచీ చీశీ. 061108905) అనే వినియోగదారు తాగునీటిని ఫ్లోర్ క్లీనింగ్కు వినియోగిస్తూ దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. దీంతో సంబంధిత వినియోగదారుకు రూ.20,000 జరిమానా విధించి వసూలు చేశారు. తాగునీరు అత్యంత విలువైన వనరు కావడంతో ప్రజలు దానిని బాధ్యతాయుతంగా వినియోగించాలని, వృథా చేయవద్దని జలమండలి విజ్ఞప్తి చేసింది. తాగునీటిని ఇతర అవసరాలకు దుర్వినియోగం చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. తాగునీటి దుర్వినియోగం మీ దృష్టికి వస్తే, సంబంధిత వివరాలను జలమండలి వాట్సాప్ నంబర్: 091 99499 30003కు పంపించాలని ప్రజలకు సూచించింది.



# సమ్మె నోటీసు ఉపసంహరించుకున్న ట్యాంకర్ అసోసియేషన్

**ఎండీ హామీతో సమ్మె నిర్ణయం విరమించుకున్నాం**

**ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవలు యథావిధిగా కొనసాగిస్తాం.. ట్యాంకర్ ఓనర్ అసోసియేషన్ల అధ్యక్షులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)**

ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్న నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు, ట్యాంకర్ రేట్ల పెంపునకు సంబంధించిన డిమాండ్పై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ట్యాంకర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఎండీ ఇచ్చిన హామీ నేపథ్యంలో ప్రతిపాదిత సమ్మె నిర్ణయాన్ని విరమించుకుని, ట్యాంకర్ సేవలను యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శనివారం మూడు ట్యాంకర్ ఓనర్ అసోసియేషన్ల అధ్యక్షులు జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. ట్యాంకర్ల నిర్వహణ వ్యయం పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం చెల్లిస్తున్న రేట్లను సవరించాలని ఇప్పటికే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమ వినతిపై ఎండీ సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ల అధ్యక్షులు తెలిపారు. ట్యాంకర్ రేట్ల పెంపు ప్రతిపాదనను తదుపరి బోర్డు సమావేశంలో చర్చించి అవసరమైన ఆమోద ప్రక్రియ చేపడతామని, తుది నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సి ఉన్నందున ఈ అంశాన్ని బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎండీ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. నిన్నటివరకూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి.. ఇతర ఉన్నతాధికారులు బిజీగా ఉన్నారని, వీలైనంత త్వరగా ప్రభుత్వ దృష్టికి ట్యాంకర్ నిర్వాహకుల సమస్యను ప్రత్యేకంగా వివరించి రేట్ల సవరణకు కృషి చేస్తామని ఎండీ తెలిపినట్లు చెప్పారు. మా సమస్యలపై ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చారని.. తాగునీరు అత్యవసర ప్రజా అవసరం కావడంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం మా ఉద్దేశం కాదని అన్నారు. ఎండీ అశోక్ రెడ్డి హామీని గౌరవిస్తూ సమ్మె నిర్ణయాన్ని విరమించుకుంటున్నాం. ట్యాంకర్ సేవలను యథావిధిగా కొనసాగిస్తూ జలమండలికి పూర్తి సహకారం అందిస్తాం. ప్రభుత్వం కూడా మా న్యాయమైన విజ్ఞప్తిని సానుకూలంగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడులు పేర్కొన్నారు. ట్యాంకర్ నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి, తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి అసోసియేషన్ల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిజి నాయుడు అధ్యక్షుడు, సంపత్ రావు ఉపాధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ వాటర్ ట్యాంకర్స్ అసోసియేషన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అక్బర్ హుస్సేన్ అధ్యక్షుడు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ వాటర్ ట్యాంకర్ ఓనర్స్ యూనియన్, ఇమ్రాన్ ఖాన్ కార్యదర్శి, స్టేట్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఆపరేటర్స్ అసోసియేషన్ లతో పాటు యూనియన్ల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలి. గద్వాల జిల్లా



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు అధికంగా ఉన్న పాఠశాలల నుంచి ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. వర్క్ అడ్జస్ట్మెంట్ కింద కేటాయించిన ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలల నుంచి విధుల నుంచి రిలీవ్ చేసి, కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయితే, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుండా కేటాయించిన ఉపాధ్యాయులను విధుల నుంచి రిలీవ్ చేయని 83 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలను ఎలాంటి సముచిత కారణం లేకుండా ఉల్లంఘించినట్లు తేలితే, సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం తదుపరి విభాగీయ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి స్పష్టం చేశారు. పాఠశాలల్లో విద్యాబోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ఉపాధ్యాయుల అందుబాటును సమతుల్యం చేయడం, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.



# తెలంగాణ పోలీసింగ్లో ఆధునిక విధానాలపై బీహార్ డీఎస్పీలకు అవగాహన

**సైబర్ క్రైమ్, డ్రగ్ దర్యాప్తు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలపై ప్రత్యేక అధ్యయనం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)**

తెలంగాణ పోలీస్ అకాడమీలో బీహార్ పోలీస్కు చెందిన డీఎస్పీ స్థాయి అధికారులకు నిర్వహించిన ఆరు రోజుల ఇన్-సర్వీస్ శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 14 నుంచి 19 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 54 మంది బీహార్ డీఎస్పీలు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి వితెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ముఖ్య అతిథిగా హాజరై బీహార్ డీఎస్పీలతో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్లో అమలు చేస్తున్న ఆధునిక పోలీసింగ్ విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్ కేసుల దర్యాప్తు, మహిళలు మరియు పిల్లల భద్రత వంటి అంశాలపై డైరెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్, ఖూా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల పోలీస్ అధికారుల మధ్య అనుభవాల మార్పిడి ద్వారా పోలీసింగ్లోని ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, ప్రజలతో సత్సంబంధాలు, మానవీయ దృక్పథం మరియు వృత్తి నైపుణ్యం ఆధునిక పోలీసింగ్లో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆరు రోజుల శిక్షణలో భాగంగా బీహార్ డీఎస్పీలు తెలంగాణ పోలీస్లోని వివిధ ప్రత్యేక విభాగాలు, ఆధునిక పోలీసింగ్ సంస్థలను సందర్శించారు. ముఖ్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సందర్శించి సైబర్ నేరాల నమోదు, డిజిటల్ ఆధారాల సేకరణ, సైబర్ నేరాల దర్యాప్తు, ఆన్లైన్ మోసాల నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పొందారు. అలాగే డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణ పోలీస్ చేపడుతున్న ఈగల్ కార్యక్రమంను సందర్శించి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా నెట్వర్క్ల గుర్తింపు, ఇంటెలిజెన్స్ ఆధారిత చర్యలు, డ్రగ్ కేసుల దర్యాప్తు , యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు చేపడుతున్న నివారణ చర్యలను పరిశీలించారు. అదేవిధంగా భరోసా కేంద్రాలు, షీ టీమ్స్ , గ్రేహౌండ్స్, సైబరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితర సంస్థలను సందర్శించి మహిళలు, బాలల రక్షణ, ప్రజా భద్రత, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, ప్రత్యేక దళాల శిక్షణ , ఆపరేషనల్ విధానాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, శిక్షణకు సూపర్వైజరీ ఆఫీసర్ ఏడి వేమా శ్రీనివాసరెడ్డి, డి.ఎస్.పి ఆదూరి శ్రీనివాసరావు, ఔట్డోర్ ఖూా తిరుపతి పాల్గొని శిక్షణ కార్యక్రమం సమన్వయం మరియు పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించారు. బీహార్ డీఎస్పీలు తెలంగాణ పోలీస్లో అమలు చేస్తున్న సైబర్ క్రైమ్ దర్యాప్తు, డ్రగ్ నియంత్రణ, ఈగల్ కార్యక్రమం, మహిళల భద్రత, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు మరియు టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్ విధానాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఆరు రోజుల శిక్షణలో తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి సందర్శనలు, నిపుణులతో ఇంటరాక్షన్ , తెలంగాణ పోలీస్లో అమలు చేస్తున్న ఆధునిక విధానాల ప్రత్యక్ష పరిశీలనకు ప్రాధాన్యత ఇచ్చారు.



# మహిళా పోలీసుల సాధికారతకు మరో ముందడుగు

**తెలంగాణ పోలీస్ అకాడమీ -- యు ఏం ఈ ఈ డి మధ్య అవగాహన ఒప్పందం:**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ):**

తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది అధికారుల వృత్తిపరమైన అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామర్థ్యాలను మరింత పెంపొందించే దిశగా ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ , యు ఏం ఈ ఈ డి ఎన్ జి ఓ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఏకశిల అడ్మినిస్ట్రేటివ్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, యు ఏం ఈ ఈ డి సి ఈ ఓ ఉదితా చద్దా వీశీఖపై సంతకాలు చేశారు.:::: మహిళా పోలీసులకు మరింత మార్గదర్శకత్వం అవసరం: డైరెక్టర్ అభిలాష బిస్త్, ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఖూా మాట్లాడుతూ, పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది కీలకమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, వృత్తిపరంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి వారికి నిరంతర మార్గదర్శకత్వం, మెంటరింగ్ , ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.

"మహిళా పోలీసు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు వృత్తిపరమైన సామర్థ్యాలను మరింత పెంపొందించడం ఎంతో ముఖ్యమైనది. ఖవీజుజుణతో ఈ వీశీఖ ద్వారా మహిళా పోలీసుల కోసం ప్రత్యేకమైన మార్గదర్శకత్వం, మెంటరింగ్ మరియు ప్రేరణాత్మక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఒక మంచి వేదిక ఏర్పడింది. వారు తమలోని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ ఉత్తమ పోలీసు అధికారులుగా ఎదగడానికి ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది" అని డైరెక్టర్ తెలిపారు. అకాడమీ, యు ఏం ఈ ఈ డి కలిసి పనిచేయడం ద్వారా మహిళా పోలీసు సిబ్బందికి అవసరమైన వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన మార్గదర్శకత్వం వంటి అంశాల్లో మరింత సహకారం అందించగలమని ఆమె అన్నారు. మహిళా పోలీసులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉంది: గౌరీ మహేంద్ర:::యు ఏం ఈ ఈ డి కో ఫౌండర్, ప్రెసిడెంట్

గౌరీ మహేంద్ర మాట్లాడుతూ... తెలంగాణ పోలీస్ అకాడమీతో ఏం ఓ యు కుదుర్చుకోవడం తమ సంస్థకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

మహిళా పోలీసులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి వృత్తిపరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, నాయకత్వ లక్షణాలను పెంచడం, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రోత్సహించడం వంటి అంశాలపై యు ఏం ఈ ఈ డి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని గౌరీ మహేంద్ర తెలిపారు. "తెలంగాణ పోలీస్ అకాడమీతో ఈ ఏం ఓ యు ద్వారా పోలీస్ శాఖకు సేవ చేసే అవకాశం యు ఏం ఈ ఈ డి కు లభించడం ఎంతో గర్వంగా భావిస్తున్నాం. ఈ ఏం ఓ యు లో భాగంగా మహిళా పోలీసు సిబ్బంది కోసం గైడెన్స్ , మెంటరింగ్ సెషన్స్, ప్రేరణాత్మక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్ , వృత్తిపరమైన సామర్థ్యాల పెంపుదల వంటి కార్యక్రమాలను దశలవారీగానిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన , మురళీధర్, వెంకటేశ్వర్లు, కె ఆర్ కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డి ఎస్ పి లు ఆదూరి శ్రీనివాసరావు, దేవారెడ్డి, లా ఫ్యాకల్టీ వరలక్ష్మి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యాదమ్మ పాల్గొన్నారు. యు ఏం ఈ ఈ డి కో ఫౌండర్, ప్రెసిడెంట్ గౌరీ మహేంద్ర, సి ఈ ఓ ఉదితా చద్దా, రహమత్ ఉన్నిసా, కౌశిక్ శర్మ,నందిని, అక్షితారెడ్డి తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డి ఎస్ పి ఆదూరి శ్రీనివాసరావు, కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ అధికారులు, యు ఏం ఈ ఈ డి, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733